# జరిగిన కథ

**ఆ**మె పేరు లాస్య.

అందంగా వుంటుంది. చక్కగా మాట్లాడుతుంది. ఎంచక్కా నవ్వుతుంది. చదువుల సరస్వతి. రోజుకో రకమైన డ్రెస్సుల్తో అదరగొడుతుంది – ఇలాటివెన్ని చెప్పినా తక్కువే.

ఆమె మా కాలేజీలో మాక్లాసులో చేరడం నా అదృష్టం. ఆమెని చూడగానే నాగుండె 'లవ్ లవ్' అని కొట్టుకోవడం అబద్ధం కాదు.

"హాయ్! అయామ్ శివాజీ" అని పరిచయం చేసుకున్నాను.

"వావ్! అంది. అభినందిస్తూ చూసింది. "మీ పేరెంట్స్ టేస్టుకి అభినందనలు" అని మెచ్చుకుంది.

కాలర్ ఎగరేశాను. నా మిత్రులకి ఫోజు కొట్టాను.

ఆమెని ఆకర్షించడానికి రకరకాలుగా ప్రయత్నించాను. చదువులో అత్తెసరు మార్కులగాడ్నే. ఆటల్లోనూ డిటోయే. రాగింగు, ఫ్రెషర్స్ పార్టీ, కాలేజీ ఎన్నికలు, యాన్నివర్శరీ – ఇత్యాది వాటిల్లో ముందుంటాను. అలాగని కళాకారుడ్నీ కాదు గాని కాలేజీలో 'ఫేమస్'ని. 'హీరో'ని అంటూంటారు ఫ్రెండ్స్.

నేను కన్పించకపోతే చాలు "వాడు లాస్య ఉపగ్రహం రా – ఆమె ఎక్కడుందో చూడండి" అని నవ్వుతుంది మిత్రబృందం.

ఒక రోజు ధైర్యం చేసి పసుపు గులాబీ లాస్యకిచ్చాను.

గులాబీలా విచ్చీ విచ్చనట్టుగా నవ్వి 'థాంక్స్' చెప్పింది.

ఏనుగెక్కినంత సంబర పడ్డాను. 'తనూ నిన్ను ప్రేమిస్తోందన్న మాట' అన్నారు ఫ్రెండ్స్. నా సంబరానికి ఎల్లలు చెరిగిపోయాయి.

మా క్లాసు వాళ్ళమంతా అంతర్వేది ఎక్స్‌కర్షన్‌కి వెళ్ళాం.

ఉప్పొంగుతున్న సముద్రపు అలల్ని చూస్తూ ఉత్సాహతరంగమైంది లాస్య. ఆమెని మహాకెరటమై ముంచెత్తేయాలన్పించింది. అతి కష్టం మీద మనసుకి కళ్ళెం వేశాను.

లాస్య ఆమెతో బాటు నేనూ వెనక బడ్డాం. ఇదే అదనన్పించింది. గబగబా ఆమె ముందుకెళ్ళి "లాస్యా, ఐ లవ్యూ" అన్నాను.

ఆమె అదిరిపడింది. విస్మితయై చూసింది. ఆపైన చిన్నగా నవ్వింది.

"సారీ నాకా ఉద్దేశం లేదు"

"ఇప్పుడు కల్పించుకో..."

"ప్రేమ కన్నా ప్రయారిటీలున్నాయి..."

ఆమె వెళ్ళిపోబోతుంటే అడ్డు వెళ్ళాను. "ఆర్నెల్ల నుంచీ నీ చుట్టూ పిచ్చోడిలా తిరుగుతోంటే నువ్వు నాకిచ్చే సమాధానం ఇదా?"

తీక్షణంగా చూసింది. తడబడ్డాను.

"నేనిచ్చిన గులాబీ తీసుకున్నావు కదా?" బ్రహ్మాస్త్రం ప్రయోగించాను.

"తీసుకున్నాను. అది యెల్లోది. ఫ్రెండ్‌షిప్‌కి చిహ్నం. నిన్నో క్లాస్‌మేట్‌గా ఫ్రెండ్‌గా చూస్తున్నానంతే"

"అంతే తప్ప ప్రేమించనంటావ్"

"సారీ శివాజీ. మనం డిగ్రీ ఫైనలియర్లో వున్నాం, చదవాల్సిందీ సాధించాల్సిందీ చాలా వుంది. అవయ్యాకే ప్రేమా పెళ్ళీ వగైరాలు"

"కబుర్లొద్దు. ఇప్పుడు ప్రేమించు. అప్పుడు పెళ్ళి చేసుకుందాం" మొండిగా అన్నాను,

"నిన్ను ప్రేమించే ఉద్దేశం నాకు లేదు. రాదు"

రెచ్చిపోయాను. "నా సంగతి నీకు తెలీదు. నేను తలచుకుంటే నిన్ను మసి... మసి చేయగలను తెలుసా?"

"శివాజీ! మనిషిలా ప్రవర్తించడం నేర్చుకో" విసవిసా వెళ్ళిపోయింది.

* * *

"దానికి అందగత్తెనని గర్వంరా. తనేదో సినిమా స్టార్ని అనుకొంటోంది. దాని పొగరణచాలి. దాన్ని అందవికారంగా మార్చెయ్యాలి!" విస్కీ మూడో పెగ్గు తీసుకున్నాక కసిగా అన్నాను.

"వదిలెయ్ గురూ. అది కాకపోతే ఇంకో పిట్ట" అన్నాడో మిత్రుడు.

వాడి చొక్కా పట్టుకుని గుంజి కటువుగా చెప్పేను. "నాకదే కావాలి. నాకు దక్కకపోతే ఇంకెవడికీ దక్కడానికి వీల్లేదు!"

నా ఫ్రెండ్స్ కొందరు సపోర్టు చేశారు. కొందరు వారించారు.

ల్యాబ్ అటెండర్ రాములికి డబ్బిచ్చి చాటుగా యాసిడ్ బాటిల్ తీసుకున్నాను,

కాలేజీకి వెళ్ళే దారిలో మర్రి చెట్టు దగ్గర నేనూ నా సపోర్టర్సూ నిరీక్షిస్తూ నిలబడ్డాం. నాకు చాలా ఉద్విగ్నంగా వుంది. కసిగా వుంది. కక్షగా వుంది.

లాస్య మోపెడ్ మీద ఇలా రాగానే అటు మావాళ్ళు అడ్డెళ్ళి ఆపుతారు. మరుక్షణం యాసిడ్ బాటిల్ మూత తీసి అందమైన ఆమె మొఖం మీద...!

ఊహించని విధంగా మా కెమిస్ట్రీ మేడం సీతామహాలక్ష్మి తిన్నగా మా దగ్గరి కొచ్చి ఆగింది. కంగుతిన్నాం,

"ఇక్కడేంజేస్తున్నారు? దారిదోపిడి దొంగల్లా కాపుకాశారేంటి... శివాజీ ఆ సీసాలో ఏంట్రా..."

"అది... వా... వాటర్ బాటిల్ మేడం..."

"వాటర్‌కీ యాసిడ్‌కీ తేడా తెలీని కెమిస్ట్రీ లెక్చరర్ని కాదులే. అందులో ఉన్నది ఏం యాసిడ్? హైడ్రోక్లోరిక్ యాసిడ్డా సల్ఫ్యూరిక్ యాసిడ్డా?"

బుర్ర గోక్కుని నేల చూపులు చూశాను.

"అదేంటో తెలీదు. ఫార్ములా తెలీదు. రియాక్షన్స్ అసలే తెలీదు. కాని దాన్ని ఒంటి మీద పోస్తే ఏం జరిగేదీ మాత్రం బాగా తెలుసు..."

"అది కాదు మేడం..."

"షటప్. రాములు చెప్పేడు. నీ ఫ్రెండ్సూ ఫోన్ చేశారు..."

దొరికిపోయిన దొంగనై తలవంచుకున్నాను.

"పూవులాంటి అమ్మాయి మీద యాసిడ్ పోయడానికి సిగ్గు లేదూ? నువ్వు మనిషివి కాదూ? పూర్వం ఋషులు యజ్ఞం చేస్తుంటే రాక్షసులు యజ్ఞగుండంలో రక్తమాంసాలు గుమ్మరించేవారట. అంతేకాని ఋషుల మీదేం పోసేవారు కాదుట. నువ్వేంట్రా ఇలా తయారయ్యావ్. నీ చదువు నేర్పిన సంస్కారం ఇదేనా?"

తలదించుకున్నాను.

"అసలీ ఆవేశపు పని వల్ల ఏం జరుగుతుందో ఊహించావా? ఆ పిల్ల మొఖం కాలి ఆసుపత్రి పాలవుతుంది. నిన్ను కటకటాల వెనక పెట్టేస్తారు. ఎస్పీ ఆడపిల్లల తండ్రి అయితే నిన్ను ఊరి చివరికి తీసుకెళ్ళి ఎన్‌కౌంటర్ చేయించినా చేయించేస్తాడు. అప్పుడు నీ గతేంటి? నీ మీద ఆధారపడ్డ వాళ్ళ పరిస్థితేంటి? సభ్య సమాజంలో నీ స్థానమేంటి? ఈ క్షణం గురించి కాదురా నీ యాభై అరవై ఏళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచించు. క్రిమినల్‌కెవరూ ఉద్యోగ మివ్వర్రా ఇడియట్!"

కన్నీళ్ళు ఉరికి వచ్చాయి.

"అసల్నీకు గడ్డి పెట్టి బుద్ధి చెప్పని వాళ్ళు నీకు ఫ్రెండ్సెలా అవుతార్రా..." అంటూ నా మిత్రుల కోసం చుట్టూ చూసింది. వాళ్ళాసరికే గాయబ్!

"తప్పై పోయింది మేడం" జనం ప్రోగవుతూండటం గమనించి గబగబా లెంపలేసుకున్నాను.

ఇంకో నాలుగు దులిపి వదలి పెట్టిందావిడ. బతుకు జీవుడా అంటూ వెనుదిరిగాను.

"ఆ యాసిడ్‌ని పచ్చని మొక్కల మీద పోసినా మాడి మసై పోతాయిరా. ఏ చెత్త మీదో రొచ్చు గుంటలోనో పొయ్" వెనక నుంచి అరచి చెప్పింది మేడం.

* * *

"అసలు నీలో ఏం గొప్పతనం వుందని లాస్య నిన్ను ప్రేమించాల్రా?" నిలదీశాడు సూరిగాడు.

వెన్నెముక విరిగిన రైతు నాన్న, రోగిష్ఠి అమ్మ, కట్టుకోను సరైన బట్టలైనా లేని చెల్లెలూ, వీధి బడిలో చదువుతోన్న తమ్ముడూ - కళ్ళ ముందు మెదిలారు.

నేనేదో తవ్వి తలకెత్తుతానని వారిని ఉద్ధరిస్తానని గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. నా చదువు తలకు మించిన భారమైనా ఏవో తిప్పలు పడి చదివిస్తూ కష్టాల్ని పళ్ళ బిగువున భరిస్తున్నారు.

కాని లాస్య ఓ ప్రభుత్వోద్యోగి ఏకైక కుమార్తె. అందగత్తె. బ్రిలియంట్ స్టూడెంట్.

ఆమె నన్నెందుకు ప్రేమించాలి? ఏం చూసి ప్రేమించాలి? ఆమె నన్ను ప్రేమించలేదని కక్ష గట్టడం, యాసిడ్ పోయాలనుకోవడం అమానుషం! రాక్షసం!

"చాలా పెద్ద తప్పు చేయబోయాన్రా. ఆమెని క్షమించమ...
బైక్ తీసుకొని తిన్నగా లాస్య వాళ్లింటికెళ్ళేను.

సంకోచిస్తూ లోపలి కెళ్తోంటే ఆమె నన్ను చూసింది...
టుందేమోనని భయపడ్డాను గాని ఇబ్బందిగా చూస్తూనే ఇం...

ఆమె ఇచ్చిన మంచి నీళ్ళు ఒక్క గుక్కలో తాగేశాను. ...

"ఇలా వచ్చేవేంటి కథ?" అడిగిందామె.

"నన్ను క్షమించు లాస్యా. నేన్నిన్ను ప్రేమిస్తున్నానని చెప...
ఒత్తిడి తేవడం సరైంది కాదు. మొగ్గ తనంత తాను విక...
వికసింపచెయ్యలేం. ప్రేమ కూడా అంతే. ఆ సంగతి తెలి...
చెయ్యాలనుకున్నాను. అసలలాటి దుర్మార్గపు ఆలోచ...
సిగ్గుపడుతున్నాను. క్షమించు లాస్యా"

"తప్పు తెలుసుకున్నావు కదా. లీవిట్... గ్రూపు టూకి...

"నువ్వు దేని గురించి మాట్లాడుతున్నావో నాకు అర్థం...
అంగీకరించాను.

"సర్వీస్ కమీషన్ వాళ్ళు గ్రూపు టూ పోస్టులకి నోటిఫి...
వాళ్లంతా అప్లై చేయడానికి అర్హులు. ఇంకో రెండు నెలల్లో ...
కూడా అప్లై చేసుకోవచ్చున్నారు. అది పాసైతే తహశిల్దార్, ...
ఉద్యోగాలొస్తాయి..."

ఇంతింత కళ్ళు చేసుకుని అపనమ్మకంగా చూశాను. ...

"వెంటనే నువ్వూ నీ ఫ్రెండ్సూ అప్లై చేయండి. ప...
కోచింగు తీసుకుందాం. సెలక్టయ్యామో మన జాతకాలు మ...

పీజీ ఎంట్రన్సు పరీక్ష గురించి విన్నాను గాని ఇలా...
నాకు తెలీనే తెలీదు. అభినందన పూర్వకంగా చూశాను. ...

"మనం బ్యాంకు పరీక్షలూ రాయొచ్చు. వచ్చే రెండ...
రిటైరవుతార్ట తెలుసా?"

"థాంక్యూ లాస్యా. ఫ్రెండ్‌వంటే నువ్వే. నువ్వెలా చెబితే అలా చేస్తాను..." మనస్ఫూర్తిగానే అన్నాను.

ఇంట్లో ఆ సంగతి చెప్పడం ఆలస్యం "మావోడు తాశిల్దారవుతాడంట" అంటూ ఊరంతా టాం టాం వేసేశాడు నాన్న. అమ్మ సరే సరి.

డిగ్రీ పరీక్షలయ్యాయి. కోచింగు తీసుకుని గ్రూప్ టూ పరీక్షలూ, బ్యాంకు పరీక్షలూ రాశాను.

నేను తాశిల్దారునో బ్యాంకు ఆఫీసర్నో అయిపోయినట్టే అనుకుని పెళ్లి సంబంధాలు పోటీపడి రాసాగాయి.

"నీ వల్ల మన సంసారం ఒడ్డున పడినట్టేరా" అంటున్నాడు నాన్న రోజుకో మార్లైనా.

"చెల్లికి చక్కని సంబంధం చూసి చేస్తాడు. తమ్ముడ్ని గొప్ప చదువులు చదివిస్తాడు" అని ఇరుగమ్మకీ పొరుగమ్మకీ గొప్పగా చెబుతోంది అమ్మ.

ఎట్టకేలకు గ్రూప్ టూ రిజిల్ట్స్ వచ్చాయి. నేను సెలక్టయ్యాను. తాశిల్దారునయ్యాను.

మా వాళ్ళేకాదు ఊరూ వాడా ఉప్పొంగిపోయింది.

"మా ఊరి శివాజీ తాశిల్దారయ్యాడోచ్" అంటూ సంబరంతో చిందులేశారు. మిఠాయిలు పంచారు!

* * *

అలా జరిగి ఉండాల్సింది. కాని జరిగింది వేరు.

రాత్రి పన్నెండు గంటలైందన్న సూచనగా జైలు గంటలు మ్రోగాయి.

జైలు గది ఊచలు పట్టుకుని చీకట్లోకి చూస్తూ గతాన్ని 'రంగుటద్దాల్లో' చూస్తున్న వాడ్నల్లా లక్షోసారి నిట్టూర్చాను.

ముందు వేసుకున్న పథకం ప్రకారమే లాస్య మీద యాసిడ్ పోశాను. ఆమె మొఖం, ఒక ప్రక్క శరీరం కాలిపోయాయి.

పారిపోతున్న నన్నూ నా మిత్రుల్నీ జనం పట్టుకున్నారు. చితక బాది పోలీసుల కప్పగించారు.

పత్రికలు, టీవీ. సమాజం, మా ఇల్లు, మా ఊరు అంతా అసహ్యించుకున్నారు. కాండ్రించి మా ముఖాల మీద ఊశారు!

నాకూ నాకు సహకరించిన మిత్రులకూ జైలు శిక్ష విధించింది న్యాయస్థానం.

నన్ను విడిపించడానికి అమ్మా నాన్న మరింతగా అప్పుల పాలయ్యారు. కటిక కూలీలుగా మారిపోయారు!

లాస్య చదువాగిపోయింది. ఆమె కళ్ళు పోయాయి. కలలు బూడిదయ్యాయి. ప్లాస్టిక్ సర్జరీ చేయించార్ట. ఒక కన్ను మాత్రం బాగయ్యిందిట. ఎక్కడుందో ఎలా వుందో తెలీదు! నన్నెంతగా శపిస్తోందో ఏమో!

నేను యాసిడ్ పోసింది లాస్య మీదే కాదు నా బంగారు భవిష్యత్తు మీద కూడా!

ఒక తప్పటడుగు ఒక తప్పుడు ఆలోచన నన్ను ఎండిన మోడులా మిగిల్చాయి!

జైలు గోడల క్రింద శిథిలమైంది నా భవిష్యత్తు! నా రక్తాశ్రువులూ నా నేరాన్ని పరిశుద్ధం చేయలేక పోతున్నాయి!

ఇలాంటి నేరం నా పగవాడు కూడా చేయకూడదు!

**(ఆంధ్రభూమి దినపత్రిక 11.6.2011)**